# సంక్షేమ పథకాలు ఇంటింటికీ వివరించాలి

- నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశాలు

నార్కట్‌పల్లి ,అక్టోబర్ 15: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఆదివారం కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికీ చేరాయన అట్టి పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ఎంతో అద్భుతంగా ఉందని అట్టి మేనిఫెస్టోను కూడా వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ బద్దం వరమ్మ రాంరెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ బాధ్యులు కృషి చేయాలి

చిట్యాల : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం బూత్ కమిటీ బాధ్యులు కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని వనిపాకల, ఏపూరు గ్రామ బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా నాయకులు బూత్ కమిటీ బాధ్యులు తమ తమ బూత్ ల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులను కలుపుకొని పోతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు పడేలా పనిచేయాలని సూచించారు. సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి, ఎస్. యాదగిరి,వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షపతి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కర్నాటి ఉప్పల్ రెడ్డి, మేడి నర్సింహ్మ, పాలెం మల్లేశం, ఏళ్ల సత్యనారాయణరెడ్డి, కొలను సతీశ్, తుమ్మల నాగరాజురెడ్డి పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

శాలిగౌరారం : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పల్లెబాటలో భాగంగా మండలంలోని జాలోనిగూడెం, శాలిలింగోటం, అంబారిపేట, తుడిమిడి, చిత్తలూర్, వంగమర్తి, ఇటుకులపహాడ్, మాదారం, పెర్కకొండారం ఆదివారం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా సమావేశాల్లో జడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్ ఎంపీపీ కందుల అనిత, చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుండా శ్రీనివాస్, తాళ్లూరి మురళి, జెర్రిపోతుల చంద్రమౌళిగౌడ్, నూక సత్తయ్యయాదవ్, గంట శంకర్, బీరం శోభానర్సిరెడ్డి, పాక యాదయ్య, దుబ్బ వెంకన్న, చెలకాని మల్లేశ్, జహంగీర్, దాసరి వెంకన్న, అక్కెనపెల్లి శ్రీరాములు, చివుట సైదులు, సోమ రమేశ్, ఎలీశా, బొల్లం సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

## గడపగడపకూ పథకాలు తీసుకెళ్లాలి

రామన్నపేట :నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అంతటి రమేశ్ అన్నారు. మండలంలోని బోగారం గ్రామంలో ఆదివారం గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో గ్రామంలో కోటి రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ మేనిఫెస్టోను, గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ వెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంతటి పద్మ, ఎంపీటీసీ గోగు పద్మసత్తయ్య, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేశ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం వెంకటరమణ, ఉపసర్పంచ్ జిల్లా శ్రీనివాస్, అంతటి మల్లేశం, చల్ల మల్ల నర్సింహారెడ్డి, మద్దెపూరి పద్మ య్య, వార్డు సభ్యులు గోగు వెంకట్‌రమణ, గుంజె గణేష్, మేడి వినోద, యాదయ్య, గుర్రం నీరజ, బోగ నర్సింహా, గోగు కలమ్మ, కడారి మల్లేశం, లింగం పాల్గొన్నారు.


చిట్యాల: వనిపాకల బూత్ కమిటీ బాధ్యులతో బీఆర్ఎస్ నాయకులు


రామన్నపేట: బోగారం సమావేశంలో మాట్లాడుతున్న అంతటి రమేశ్


ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసిన క్రైస్తవులు

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, అక్టోబర్ 15: అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల క్రైస్తవులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు. మండలంలో ఉన్న పలు చర్చిలలో సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎన్నికల తర్వాత అట్టి సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని బీఆర్ఎస్‌కు తమరంతా ఆదరణ చూపించాలని కోరారు. తామంతా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. వారు పూర్తిస్థాయిలో సంపూర్ణ మద్దతు తెలిపారు.

# సాహిత్య ఉద్యమాలకు కేంద్ర బిందువు నల్లగొండ

- ప్రముఖ సాహితీ వేత్త అంపశయ్య నవీన్

రామగిరి, అక్టోబర్ 15 : తెలుగు సాహిత్య చరిత్రలో అనేక సాహిత్య ఉద్యమాలకు నల్లగొండ కేంద్ర బిందువుగా నిలిచిందని ప్రముఖ సాహితీవేత్త అంపశయ్య నవీన్ అన్నారు. నల్లగొండలోని చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బండారు శంకర్ రచించిన పిడికెడు మట్టి నవలను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నవీన్ మాట్లాడుతూ వాస్తవికత, కళాత్మక జీవిత చిత్ర ఉన్న నవలలే సాహిత్య చరిత్రలో చిరస్థాయికి నిలుస్తాయి అన్నారు. బండారు శంకర్ పిడికెడు మట్టి నవల కూడా సహజత్వం కళాత్మక జీవిత చిత్రణ, అణగారిన వర్గాల జీవితాలు అద్భుతంగా అవిష్కరించబడ్డాయని కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మహాకవి గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ అస్తిత్వ సాహిత్యంలో పిడికెడు రట్టి నవల చిరస్థాయికి నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవులు రచయితలు మేరెడ్డి యాదగిరి రెడ్డి, సృజన సాహితీ వేదిక నిర్వాహకులు ఆనంద్, డాక్టర్ సాగర సత్తయ్య, చింతల యాదగిరిరెడ్డి, భానుశ్రీ కొత్వాల్, అంబటి సాగయ్య, బైరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


పిడికెడు మట్టి నవలను ఆవిష్కరిస్తున్న నవీన్, కవులు

# ఆరు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

జయవీర్‌రెడ్డి, ఆలేరుకు బీర్ల ఐలయ్యలను ఖరారు చేస్తూ తొలి జాబితా విడుదల చేసింది. మిగతా ఆరు స్థానాల్లో అభ్యర్థులపై ఇంకా సయోధ్య కుదరనట్లు తెలిసింది. సూర్యాపేటలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి మధ్య టికెట్ కోసం గట్టి పోటీ నెలకొంది. తుంగతుర్తిలో అద్దంకి దయాకర్ కాదంటే ఎవరేనేది స్పష్టత లేదు. భువనగిరిలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి దాదాపు ఖరారే అని చర్చ నడుస్తున్నా... స్థానికంగా ఉన్న బీసీ నేత రామంజనేయగౌడ్ బీసీ కోటాలో పట్టుబడుతున్నారు. మునుగోడును పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయిస్తారని ఆది నుంచి చర్చ ఉన్నా..తాజాగా లేదని తెలుస్తున్నది. దాంతో అక్కడ చెలమళ్ల కృష్ణారెడ్డికి టికెట్ రావచ్చని భావన. మిర్యాలగూడ టికెట్‌ను పొత్తులో భాగంగా సీపీఎంకి కేటాయిస్తారన్న చర్చ ఉంది. ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే బాలూనాయక్, వడ్త్యా రమేశ్‌నాయక్, కిషన్‌నాయక్‌ల మధ్య టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే ప్రకటించిన నకిరేకల్‌లో ఇన్నాళ్లు టికెట్టు ఆశించిన దైద రవీందర్, వేదాసు శ్రీధర్, కొండేటి మల్లయ్య లాంటి వాళ్లు ఏ మాత్రం సహకారం అందిస్తారనేది చూడాల్సిందే. ఇక ఆలేరులో బోరెడ్డి అయోధ్యరెడ్డి, కట్కూరి రాంచంద్రారెడ్డి లాంటి నేతలు కూడా బీర్ల ఐలయ్య అభ్యర్థిత్వానికి ఏ మేరకు సపోర్టు చేస్తారనేది సందేహాస్పదంగానే ఉంది. నల్లగొండలోనూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి బీసీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేక కనిపిస్తున్నది.

## అబ్దుల్ కలామ్‌కు నివాళి

రామన్నపేట, అక్టోబర్ 15 : మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ఆశయ సాధనకు యువత కృషి చేయాలని బెస్టె సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు అన్నారు. ఆదివారం అబ్దుల్ కలాం 92వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్, వేముల అనిల్, కన్నెబోయిన సత్తయ్య, ఎల్లమ్మ, ప్రమీల, శ్రీకాంత్, కృష్ణ, శ్రీజ, హర్షిత ఉన్నారు.

## ఆలయ గ్రిల్స్ ఏర్పాటుకు రూ.2.5 లక్షల విరాళం

చిట్యాల, అక్టోబర్ 14 : మండలంలోని వెలిమినేడులో గల కంఠమహేశ్వర ఆలయ గ్రిల్స్ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ నాతి శ్రీనివాసులు నాతి లక్ష్మీనర్సింహ ఫౌండేషన్ ద్వారా రూ.2.5 లక్షలను విరాళంగా ఇచ్చారు. దీనికి సంబంధించిన చెక్కును శ్రీనివాసు సోదరులు కాటమయ్య, స్వామిలు గ్రిల్స్ తయారు చేసిన సీమల శ్రీనుకు అందజేశారు.కార్యక్రమంలో కౌండిన్య కమిటీ సభ్యులు నాతి వెంకట్రామయ్య, అంతటి స్వామి, నాతి గోపాల్, అంతటి సత్తయ్య, నాతి రాఘవేంద్ర పాల్గొన్నారు.

# బీఆర్ఏఓయూలో నాణ్యమైన విద్య

- బీఆర్ఏఓయూ వీసీ సీతారామారావు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ సీతారామారావు

రామగిరి, అక్టోబర్ 15 : రెగ్యులర్ యూనివర్సిటీలకు ధీటుగా బీఆర్ఏఓయూలో సెమిస్టర్ విధానం అందుబాటులోకి తెచ్చి నాణ్యమైన గుణాత్మక విద్యను సాంకేతికతో అందిస్తున్నట్లు బీఆర్ఏఓయూ వీసీ ప్రొఫెసర్ సీతారామారావు తెలిపారు. నల్లగొండలోని ఎన్జీ కళాశాల ప్రాంగణంలోని బీఆర్ఏఓయూ రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్‌లో ఆదివారం ఉమ్మడి జిల్లాలోని స్టడీ సెంటర్స్ కోఆర్డినేటర్ల కౌన్సిలర్లు, జాక్టోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో(జీఈఆర్) 27 శాతం ఉంటే దానిలో 17 శాతం ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు ఉన్నారని గుర్తు చేశారు. 2023-24 విద్యా సంవత్సరం యూజీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని అన్ని స్టడీ సెంటర్స్ కోఆర్డినేటర్స్, కౌన్సిలర్స్(అధ్యాపకులు) ప్రత్యేక శ్రద్ధతోఅడ్మిషన్ల సంఖ్య పెంచేలా చూడాలన్నారు. కొన్నేండ్లుగా రాష్ట్రంలో నల్లగొండ ఆర్‌సీసీ అడ్మిషన్లలో ముందు వరసలో ఉంటుందని ఈ విద్యా సంవత్సరం కొనసాగించాలన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో నల్లగొండ ఆర్‌సీసీలో ఎమ్మెస్సీ సైకాలజి తోపాటు హైదరాబాద్‌లోని వర్సిటీలో అమలు చేస్తున్న అన్ని కోర్సులను అందుబాటులోకి తేస్తామన్నారు. బీఆర్ఏఓయూ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.ధర్మానాయక్ మాట్లాడుతూ యూనివర్సిటీ అందించే విద్య అవకాశాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రచారం చేయాలన్నా రు. నల్లగొండ బీఆర్ఏఓయూ ఆర్‌సీసీ కో ఆర్డి నేటర్ డాక్టర్ అంతటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీసీ, జెడీని ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చందా జగదీశ్వర్, పద్మ, డాక్టర్ లింగనబోయిన లేఖానంద స్వామి, లింగారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

# 19 నుంచి కల్లుగీత కార్మిక సంఘం వారోత్సవాలు

నకిరేకల్, అక్టోబర్ 15 : కల్లుగీత కార్మిక సంఘం 66వ వారోత్సవాలను ఈ నెల 19 నుంచి 31 వరకు నిర్వహిస్తున్నామని, ఈ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి చౌగోని సీతారాములు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సీతారాములు మాట్లాడుతూ ఈ నెల 19న అన్ని గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించాలన్నారు. ఈ నెల 28న మిర్యాలగూడలోని టీఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే 66వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్, ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్, కొప్పు అంజయ్య, సహాయ కార్యదర్శులు జెర్రిపోతుల ధనుంజయ, సోషల్ మీడియా కన్వీనర్ భూపతి శ్రీనివాస్ పాల్గొన్నారు.